# హరి నా మొర

రాగమ్: భైరవి; తాళమ్: ఆది
రచయిత: తంగమ్ పరమేశ్వరన్

## పల్లవి

హరి నా మొర వినుమా శ్రీ
నవనీత కృష్ణ దీన శరణ్యా

## అనుపల్లవి

నీరజ దళ నయన తులసీ దళప్రియ
నిన్ను ధ్యానించే ఆరాధించే
వరదానము నొసగుమా

## చరణమ్

దారి తెలియని బాటలో
ధర్మము తెలియని వేళలో
సద్గురు దైవము సన్మార్గ బంధువు
నీవేయని నేనమ్మితి రా

యాదవ కులతిలక పాండవ దూత
నీదయ లేక దైవ కృప లేక
సుజ్ఞానము కలుగు నో

©Copyright 2001-2015, Thangam Parameswaran, Orleans Ontario Canada